ANDHRA BHOOMI Phone: Editorial — 74083
SEC'BAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

Regd. A-309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111488

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

బ్యాకాలమ్ 240 సెం.మీ. వరకు సెం.మీ. 16	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ...	1-20
టెండర్లు, టెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ ...	2-40
టెండర్ అర్థనోవిజ్ఞాపనలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 6 : సంచిక 280 ★ సికిందరాబాద్ 14-7-1966 గురువారం ★ 4 పేజీలు: 8 పైసలు

రాష్ట్రంలోని సహకార చక్కెర ఫ్యాక్టరీల సమస్యల పరిశీలనకు రెండు కమిటీలు

కొత్తగూడెం ప్రాజెక్టు పూర్తయితే విద్యుత్ వాడకం పెరగవచ్చు

న్యూఢిల్లీ, జూలై 12

రాష్ట్రంలో కొత్తగూడెంలోని థర్మల్ విద్యుత్కేంద్రం నిర్మాణపనులు జూలూరు మొదటి విద్యుత్కేంద్రపు విభాగానికి ఈ నెల 4వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి పథకపు కృషిలో ఈ విభాగం నిర్మాణం ఒకటైనట్లయింది. మొత్తం దేశంలో జరగుతున్న తలసరి విద్యుత్శక్తి వాడకం కంటె ఆంధ్రప్రదేశ్‌లో జరగుతున్న తలసరి విద్యుత్ వాడకం చాలా అధికం. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే ఈ తలసరి వాడకం పెరిగేతత్వం ఉన్నది.

తెలంగాణాలో సింగరేణిబొగ్గుగనులు ఉన్న ప్రాంతంలో ఉన్న కొత్తగూడెం దాని విద్యుదుత్పాదక కేంద్రం కేంద్రపు కొలంబో పథకానికి అన్ని విధాలా అనుకూలమైనవి. ఈ ప్రాజెక్టు మూలంగా ముఖ్యంగా వరంగల్ జిల్లాకు ప్రయోజనం కలుగుతుంది. ఈ ప్రాజెక్టు రెండు దశలలో నిర్మించాలని తలపెట్టబడింది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే ఒక్కొక్కటి 60 మెగావాట్ల శక్తిగల రెండు విద్యుత్తుత్పాదక విభాగాలు ఏర్పాటు అవుతాయి. ప్రథమదశ నిర్మాణానికి రూ. 12-40 కోట్లు, రెండవదశ నిర్మాణానికి రూ 10-78 కోట్లు ఖర్చు అగునదని అంచనా. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రపంచబ్యాంకు రాయితీ అనుమతి పథకపు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఆర్థిక సహాయం అందజేస్తున్నది. ప్రథమ, ద్వితీయదశల నిర్మాణాలలో అవసరమయ్యే యంత్రాలు ఇతరపరికరాలు జపాన్ నుంచి తెప్పించడం జరిగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం పని 1962లో ప్రారంభించారు.

త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18

ఆంధ్రప్రదేశ్‌లోని సహకారచక్కెర మిల్లులు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను గూర్చి పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఉత్పత్తి వ్యయానికి సంబంధించిన సమస్యలను పరిశీలించడానికి ఒక సంఘాన్ని-నిపుణుల సంఘాలను రెండింటిని త్వరలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

శ్రీ కె. గోవిందరెడ్డి స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విషయం అసెంబ్లీలో తెలియ చేసారు.

రాష్ట్రంలోని సహకార చక్కెర మిల్లులు పనిచేస్తున్న విధానాన్ని పరిశీలించడానికై మొదట్లో ఒక సంఘాన్ని మాత్రమే ఏర్పాటుచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. సహకార చక్కెర ఫ్యాక్టరీల జాతీయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ బి ఆర్. గాడ్గిల్ మరియు సంఘానికి అర్థసభ్యులుగా ఉండవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కోరినది. అలాగే శ్రీ గాడ్గిల్ మొదట్లో రెండు విన్న సంఘాలను ఏర్పాటుచేయవలసినదిగా సూచించారు. ఈ మార్పును ప్రభుత్వం పరిశీలించినదని ముఖ్యమంత్రి చెప్పారు.

జీడిపప్పు "ప్రాసెసింగ్" పద్ధతులను పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వానికి నిర్దిష్టమైన ప్రతిపాదనలు సమర్పించడానికై వ్యవసాయశాఖ అధికారిని ఎర్నాకులం పంపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

పరిపూర్ సాగిశాలమిల్లులో రాష్ట్ర ప్రభుత్వానికి గల షేరుల్లో దివిడెండ్‌గా 1963-64లో 308889 రూపాయలు 1964-65లో 881841 రూపాయలు వచ్చాయని శ్రీ కె. వెంగళరావు శ్రీ కె. సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి శ్రీ రెంచుకామారాయుడు చెప్పారు.

పాలకుర్తి 82 వేల టన్నుల వెదురు కూపులు లభించే ప్రాంతాన్ని ప్రభుత్వం మిల్లులకు అప్పగించినదని అదిలాబాద్ జిల్లాలోని కూపులలో వెదురును తూకం చెయ్యడానికి ఒప్పందం సహకార శాఖలో నిర్ణయమే లేదని ఐతే ఖమ్మంజిల్లాలోని వెదురును పడగొట్టినప్పటినుండి అరుమాసాలలోగా తూకం చెయ్యాలని నిర్దేశించడం జరిగినదని మంత్రి చెప్పారు.

రాష్ట్రప్రభుత్వానికి దెల్లిమిల్లు రాయల్టీ బీహార్‌లో కన్నా చాలా తక్కువ అనే విషయం ప్రభుత్వానికి తెలుసునా అని ప్రశ్నించగా బీహార్‌లోని వెదురుకూపులను మూడు భాగాలుగా మిల్లులకు అప్పగిస్తే ఇవ్వాలనీ, అక్కడ టన్నుకు 6 రూపాయల మండి రూ. 41-24 వరకు రాయల్టీ లభిస్తున్నదని మంత్రి చెప్పారు.

పరిపూర్ మిల్లు రాష్ట్రప్రభుత్వానికి అదిలాబాద్ జిల్లాలో టన్నుకు 4 రూపాయలు, ఖమ్మంజిల్లాలోని 3 కూపులు [illegible] రాయల్టీ చెల్లిస్తున్నది. మరి 8 కూపులకు టన్నుకు రు. 6-60 చొప్పున రాయల్టీ చెల్లిస్తున్నది.

వెదురు కూపులను బహిరంగంగా వేలంవేస్తే టన్నుకు 16 రూపాయలు లభిస్తున్నదని మంత్రి చెప్పారు.

సహాయం అందకపోతే నాగార్జునసాగర్ పని ఆగిపోయే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18

కేంద్ర ప్రభుత్వంనుండి మరి కొంత ఆర్థిక సహాయం లభించకపోతే నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని ఆగిపోయే సూచనలు కనిపిస్తున్నవని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న రాష్ట్ర శాసనసభలో తెలిపారు.

రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి శ్రీ ఎమ్.వి.టి.వి. కూర్మారావు అడిగిన ప్రశ్నపై వచ్చిన సంబంధ ప్రశ్నలకు ముఖ్య మంత్రి సమాధానం తెలిపారు.

నవంబరుకల్లా పాలనా సంస్కరణల సంఘ బృందాల నివేదికలు

మొరార్జీ దేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 18 (పి.టి.ఐ)

పాలనా సంస్కరణల కమిషన్ కు చెందిన పరిశీలకబృందాలు వచ్చే నవంబర్ నెలాఖరుకల్లా తమ తమ నివేదికలను తయారుచేయగలవని భావిస్తున్నట్టు కమిషన్ అధ్యక్షుడు శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

పార్లమెంటులోని కాంగ్రెస్ పక్షాల సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

తమ కమిషన్ నివేదిక వచ్చే సంవత్సరం సెప్టెంబర్ నెలాఖరుకల్లా సిద్ధం కాగలదని ఆయన చెప్పారు.

పరిపాలనా సంస్కరణలపై ఈ సమావేశానికి హాజరైన 60 మంది పక్షాలలో అయన సంప్రతింపులు జరిపారు. కూడా కాలిలో ఉన్న పక్షాలు ఈ సమావేశానికి హాజరైనారు.

విద్యార్థులకు గ్రాంటు కమిషన్ సహాయం

న్యూఢిల్లీ, జూలై 13

విజ్ఞాన శాస్త్రాలలో పరిశోధనలు జరపటానికి గాను సీనియర్ ఫెలోషిప్పులు మంజూరు చేయటానికై 24 మంది అభ్యర్థులకూ, జూనియర్ ఫెలోషిప్పులు మంజూరు చేయడం కోసం 66 మంది అభ్యర్థులకూ, విశ్వవిద్యాలయాల ద్రవ్య సహాయక సంఘం ఎన్నిక చేసింది సీనియర్ ఫెలోషిప్పులు మంజూరు చేసిన వారికి నెలకు 500 రూపాయలచొప్పున జూనియర్ ఫెలోషిప్పులు మంజూరు చేసిన వారికి నెలకు 300 రూపాయల చొప్పున లభిస్తుంది.

సీనియర్ ఫెలోషిప్పులు మంజూరు చేయటానికై ఎన్నిక చేసిన వారిలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ వి. లోకనాథం (వైద్యశాస్త్రం), డాక్టర్ ఎస్. ఎస్. రావు (జంతుశాస్త్రం), ప్రభృతులున్నారు.

జూనియర్ ఫెలోషిప్పులు యివ్వడానికై ఎన్నిక చేసిన వారిలో ఈ క్రింద పేర్కొన్నవారు కూడా వున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ వై. అనంతరామ శర్మ (పదార్థ విజ్ఞాన శాస్త్రం), శ్రీ ఎ. ఎస్. మూర్తి (జంతుశాస్త్రం) శ్రీమతి టి.స్వర్ణమయి (జంతుశాస్త్రం. శ్రీ పి. ఎస్. రావు (భూతత్త్వ శాస్త్రం). ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ డి.ఆర్. రావ్ (గణితశాస్త్రం), శ్రీ కె. ఎస్. మదర్సహెబ్ (రసాయనిక శాస్త్రం), హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ ఎస్.ఎం. అహమద్ (వ్యవసాయం

తైవాన్‌కు మలావీ పరిగణన

బ్లాంటైర్ (మలావి), జూలై 18 (రాయిటర్)

హేస్టింగ్స్ బాండా అధ్యక్షతన కల మలావీ ప్రభుత్వం కొమింటాంగ్ చైనాను గుర్తించినట్టు విదేశాంగ శాఖ నిన్న ప్రకటించింది.

రాష్ట్ర రాజకీయాలలో తన వైఖరిపై మంత్రి పి. వి. జి. రాజు వివరణ

హైదరాబాద్ జూలై 18 (పి.టి.ఐ)

కేంద్ర మంత్రులు శ్రీయుతులు సంజీవరెడ్డి, సంజీవయ్య ఉభయులూ కలవడంపట్ల సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు పార్టీ ప్రకటించారు

ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించినంతవరకూ ముఖ్యమంత్రిని సమర్థిస్తానని కార్యవ్యవహారాలకు సంబంధించినంతవరకూ ప్రజాస్వామిక సూత్రాలను "అంటే వచ్చిన వారికి వోటువేసే స్వాతంత్ర్యం" ఉండాలనే దానిలోపే తమకు విశ్వాసం ఉన్నదని ఆయన తమ వైఖరిని వివరించారు.

శ్రీయుతులు సంజీవరెడ్డి, సంజీవయ్య వీరంకావడం పార్టీకి దేశానికి కూడా శ్రేయస్కరమైనదని ఆయన నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు

తమ ప్రస్తుత వైఖరిని గురించి "మిత్రులు" అడుగుతున్నారనీ, అసలు ఆ ప్రశ్న ఎందుకు ఉదయిస్తుందో తమకు అర్థం కావడంలేదని శ్రీ రాజు అన్నారు.

అమెరికా వ్యవసాయ మంత్రి నేడు ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జూలై 18 (పి టి ఐ)

అమెరికా వ్యవసాయశాఖ మంత్రి ఆర్విల్ ఫ్రీమన్ నేడు ఇక్కడకు రానున్నారు.

ఇండియాలో ఆహారసమస్యపరిష్కారం కొరకు తోడ్పడడానికి వందకోట్ల డాలర్ల వ్యయ పరిమితికల పథకాన్ని అమెరికా రూపొందించినట్టు ఆయన ఇటీవల టోక్యోలో ప్రకటించారు. ఆ పథకం గురించి బహుశా ఇక్కడ చర్చలు జరపవలసి గలరని భావిస్తున్నారు.

ఫ్రీమన్ ప్రకటన చేసినటు వచ్చిన వార్తలు తప్ప ఆ పథకానికి సంబంధించిన వివరాలు ఇక్కడి అమెరికా వర్గాలవారికి కూడా తెలియదు.

ఇంత వరకూ పి యల్. 480 పథకం ఆహార ధాన్యాలు సరఫరా చేసే బదులు "స్వాతంత్ర్యం కొరకు ఆహారం" అనే పథకం క్రింద ఇకముందు సరఫరా చేస్తామని రష్యా చేసిన ప్రకటనను గురించి కూడా ఆయన వివరించవచ్చును తెలుస్తున్నది

ఫ్రీమన్ ఇక్కడ రెండురోజులపాటు ఉంటారు అనుమయంలో కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతాలతో ఆయన చర్చలు జరుపుతారు.

కామరాజ్, ఇందిర మధ్య విభేదాలు లేవని అతుల్యఘోష్ ప్రకటన

రూపాయి విలువ తగ్గించే విషయం ముందుగానే కాంగ్రెస్ అధ్యక్షునికి తెలుసునని వివరణ

బొంబాయి జూలై, 18 (పి.టి.ఐ)

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి మధ్య మౌలికమైన విభేదాలేమి లేవని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ అతుల్యఘోష్ నిన్న ఇక్కడ విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

రూపాయి విలువ తగ్గించాలనే నిర్ణయాన్ని ముందుగానే కాంగ్రెస్ అధ్యక్షునికి తెలిపారని ఆ నిర్ణయం ప్రకటించడానికి పూర్వం పరిభాషతో కామరాజ్ రెండుపార్లు సమావేశమైనట్టుకూడా తెలుపుతూ ఆయనచెప్పారు ఒక సమావేశంలో ఆర్థికమంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి ఉన్నారు. మరొక సమావేశంలో శ్రీ సంజీవరెడ్డి కూడా ఉన్నారని ఆయన చెప్పారు

ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షునికి మధ్య విభేదాభిప్రాయాలేదని పత్రికలలో వచ్చిన వార్తలను ఖండించడానికే కాము ఈ వివరణ చేసినట్టు శ్రీ అతుల్యఘోష్ చెప్పారు.

అవసరమైన ఎన్నికల అనంతరం ప్రధాని పదవికి శ్రీమతి ఇందిరాగాంధీ అభ్యర్థిత్వాన్ని కామరాజ్ బలపరుస్తారని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జాకీర్ హుసేన్ విజయం సాధించడం కాంగ్రెస్ పక్షానికి ఎంతో సంతోషకరమైనదని ఆయన అన్నారు.

ఇందిరా గాంధీని పరిచయంచేసే గ్రంథం

ప్రధానిపర్యటన సందర్భంగా మాస్కోలో విడుదల

మాస్కో, జూలై 18

సోవియట్ యూనియన్‌లో పర్యటనకై ప్రధాని ఇందిరాగాంధీ వేడెక్కడికి వచ్చిన సందర్భంగా ఆమెను పరిచయం చేసే చరిత్రకథ గ్రంథాన్ని భారత రాయబార కార్యాలయం నేడు జారీచేసింది. ఈ పుస్తకం రష్యన్ భాషలో వెలువడింది.

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ మౌలికవిధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని ప్రధాని ఇందిరాగాంధీ చేసిన ప్రకటనతోసహా వివిధ ప్రకటనలను ఇందులో ఉదహరించారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరాచేసే సంకల్పం రష్యాకులేదు

మాస్కోలో అభిజ్ఞవర్గాల వెల్లడి

మాస్కో, జూలై 18 (ఏటిఐ)

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే సంకల్పం రష్యాకులేదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇంతవరకూ పాకిస్తాన్ ఏ విధమైన ఆయుధాలూ సరఫరా చేయలేదు. ఇక ముందు సరఫరాచేయడానికి రష్యాఏమీ బాధ్యతనంచేయలేదని తెలిసింది.

టర్కీలో భూకంపం: 14 మంది మరణం

ఇస్తాంబుల్ జూలై, 18 రాయిటర్

టర్కీ మార్పు ప్రాంతంలో మొన్న రాత్రి భూకంపం సంభవించగా 14 మంది మరణించారని మరొక 50 గ్రామాలలోని చెయ్యిరైతాగా ఇళ్లు కూలిపోయాయని పోలీసులు చెప్పారు.

యు.పి. బంద్ ఉద్యమ ప్రదర్శకులపై కాల్పులలో ఐదుగురు మృతి

లక్నో, జూలై 12 (యు ఎస్.ఐ. పి టి ఐ)

"ఉత్తర ప్రదేశ్ బంద్" ఉద్యమ ప్రదర్శకులపై ఇక్కడికి 145 మైళ్ళ దూరంలోని బాందాపట్టణ నేడు పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఐదుగురు మరణించారు. మరి పలువురు గాయపడ్డారు.

బారాబంకి పరూఖాబాద్, ఫతేపూర్ లలో ప్రదర్శకులను చెదరగొట్టడానికై పోలీసులు లాఠీఛార్జీ చేశారు.

పార్లమెంటు సభ్యులైన డాక్టర్ లోహియా శ్రీ రామ్‌సేవక్ యాదవ్ శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ రాజనారాయణ్ సింగ్, 20 మంది శాసనసభ్యులతో సహా బామపక్షాల బహిష్కరణకు చెందిన రెండు వేలమంది రిక్షా వాలా వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

బారాబంకి రైల్వేస్టేషన్ వద్ద ప్రదర్శకులపై పోలీసులు లాఠీఛార్జీ జరిపిన దాడిలో శ్రీ రామ్‌సేవక్ యాదవ్ గాయపడ్డారు

బాందాలో కలెక్టర్ కార్యాలయం వద్దకేరిన ప్రజాసమూహం రాళ్ళురువ్విన ఫలితంగా పోలీసు సూపరింటెండెంట్, ఏడుగురు సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, 19 మంది కాన్స్టేబుళ్ళు గాయపడ్డారు.

ఐదు జామపక్ష పార్టీల బాయకాట్ పిలుపునందుకున్న "బంద్" ఉద్యమం సందర్భంగా ప్రదర్శన జరుపుతున్నవారు నినాదాలు చేస్తూ, కలెక్టర్ కార్యాలయంలో ప్రవేశించడానికి యత్నించారు. వారు రాళ్ళురువ్వారు. పోలీసులనుంచి రైఫిళ్ళు గుంజుకోవడానికి ప్రజాసమూహంలోనివారు యత్నించారు

ఈ సంఘటనపై దర్యాప్తు జరిపే నిమిత్తం రూప్సింగ్ డివిజన్ కమిషనర్, డిప్యూటీ ఐ.జి. పి వెంటనే బాందాకు బయలుదేరి వెళ్ళారు.

అధికారులను సమ్మెలను నిరసనగా "ఉత్తరప్రదేశ్ బంద్" ఉద్యమం జరపాలని జామపక్షాలు చేసినవిజ్ఞప్తిని పురస్కరించుకుని ఉత్తరప్రదేశ్‌లోని పెక్కు నగరాలలో కొంతమంది కార్మికులు నేడు తమతమ సంస్థలకు వెళ్ళలేదు.

ఫతేపూర్ సబ్ డివిజన్‌లోనూ మరి కొన్ని ప్రాంతాలలోనూ హింసాత్మకమైన సంఘటనలు జరిగినట్టు తెలిసింది

ఎస్.ఎస్.పి రెండు కమ్యూనిస్టు పార్టీలు, రిపబ్లికన్ పార్టీ, రేపబ్లికన్ పార్టీలు ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. కొన్ని నగరాలలో ఈ ఉద్యమంలో అధికసంఖ్యలో పాల్గొంటే మరికొన్నిచోట్ల చాలా తక్కువమంది పాల్గొన్నట్టు తొలివార్తలనుబట్టి తెలుస్తున్నది.

సంయుక్తసోషలిస్టుపార్టీకి ప్రాబల్యం కల ఫతేపూర్ ఒక రైల్వే స్టేషన్ పై విద్యార్థులు రాళ్ళు రువ్వగా పోలీసులు బలప్రయోగం చేసి వారిని చెదరగొట్టారు.

ఘాదోయ-బారాబాసి స్టేషన్ల మధ్య పంజాబ్ మెయిలుకు అటుకాయించడానికి సమారు వంద మంది రాజకీయ పార్టీల కార్యకర్తలు యత్నించారు. అమ్యుస్ఎర్ వెళ్తున్న ఆ మెయిలుపై వారు రాళ్ళురువ్వారు. "విక్లిఎక్స్‌ప్రెస్"మ, తుఫాన్ ఎక్స్‌ప్రెస్ కూడా బారాబాసి మీదుగా అలహాబాద్ నుండి ముగల్ సరాయ్‌కి వెళ్ళారు.

రాష్ట్రరాజధానీనగరమైన లక్నోలో ఈ ఉద్యమం ప్రభావమేమీ కనిపించలేదు. నగరంలో మొత్తం 229 మందిని అరెస్టు చేసారు. పాత బస్తీలోని కొన్ని ప్రాంతాలలో మధ్యాహ్నం కర్ఫ్యూ జరిగింది.

లక్నోజిల్లాలో అన్ని పాఠశాలలను మూసివేసారు ఫ్యాక్టరీలను, ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేటు సంస్థల సిబ్బంది రాకపోవడం మామూలుగానే పోయినట్లు తెలిసింది.

బస్సులు, సైకిళ్ళు రిక్షాలు కూడా తిరిగాయి.

అలహాబాద్‌లో విద్యార్థులు రాళ్ళు రువ్విన ఫలితంగా రెండు బస్సులు దెబ్బతిన్నాయి.

కాన్పూర్‌లో మాత్రం బంద్ (ద్వారం) పాక్షికంగా విజయవంతమైనట్లు తెలిసింది. కార్మికులలోనుమారు 40 శాతం మంది పనికి పోలేదు కాలేదు.

రకరకాలుగా రేడియో కొన్ని చిన్న దుకాణాలు ఫ్యాక్టరీలలో 60 శాతం మంది మాత్రమే కార్మికులు పోలేదు

(మిగతా 3వ పేజీలో)

కౌన్సిల్‌కు శ్రీ వి.పి. రాఘవాచారి గెలుపు

హైదరాబాద్, జూలై 12 పి.టి.ఐ

రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు పశ్చిమ తెలంగాణా ఉపాధ్యాయుల నియోజకవర్గంనుండి జరిగిన ద్విసభ్యస్థానపు ఎన్నికలలో ప్రస్తుతం కౌన్సిల్ సభ్యుడు శ్రీ ఉరువుటూరి రామచారి నేడు విజయి ఎన్నికైనారు. ముఖాముఖి జరిగిన పోటీలో ఆయన శ్రీ వి. రామముంత రావుపై ఓడించారు.

మొత్తం 2861 వోట్లలో శ్రీ రామాచారికి 2521 వోట్లువచ్చాయి. శ్రీ రామముంతరావుకు 85 వోట్లు మాత్రమే వచ్చాయి. 295 వోట్లు చెల్లలేదు.

ఆనందం, ముత్తారెడ్డి విజయం

వరంగల్ జూలై 12

రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు తెలంగాణా పట్టభద్రుల నియోజకవర్గంనుండి శ్రీ మామిడిపూడి ఆనందం, మాదు తెలంగాణా ఉపాధ్యాయుల నియోజకవర్గంనుండి శ్రీ జి. ముత్తారెడ్డి నేడు ఎన్నికైనారు.

'మంత్రిత్వశాఖ మార్పు వార్త నిరాధారం కాకపోవచ్చు'

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్ జూలై 18 (పి.టి.ఐ)

శ్రీ ఎన్ పి మల్కారెడ్డి నుండి జరిగిన మరో ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం ప్రకటించవచ్చునని ఈ తెలుగు పత్రికలలో వచ్చిన వార్త "నిరాధారమైనది కాకపోవచ్చు" అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు

ఈమధ్యగురించి ఈ తెలుగుపత్రికలలో వచ్చిన వార్తను శ్రీ పి. రాజగోపాల నాయుడు (వస్త్ర) నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చినప్పుడు ఆయన పైవిధంగా చెప్పారు.

ఈ విషయాన్ని గురించి ఖండితంగా చెప్పాలని సభ్యులు కోరగా. "ప్రతి సభ్యుడూ తనకు వచ్చిన అభిప్రాయాన్ని వ్యక్తపరుచుకోవచ్చు" అని స్పీకర్ శ్రీ జి. వి. మావ్లాంకర్ చెప్పారు.

కొంతమంది మంత్రులకు శాఖలు కేటాయించిన శాఖలను మార్చవచ్చునే వదంతి గత కొన్నిరోజులుగా ఇక్కడ బాగా వినిపించింది.

కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి మధ్య విభేదాలు రావడం, అ తరువాత సంజీవరెడ్డి శ్రీ సంజీవయ్య ఉభయులూ అంగీకారానికి రావడంతో జరిగిన పరిణామాలు సభ్యులు వర్తమాన పరిణామంగా ఈ వదంతి వినిపించింది.

శ్రీయుతులు సంజీవరెడ్డి సంజీవయ్య ఉభయులూ అంగీకారానికి రావడంతో జరిగేమార్పు, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎ. వి. కుమారెడ్డి రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రముఖ పాత్ర వహించారు.

ఇండియాలో అధికార పర్యటనకు టిటో అంగీకారం

(బిడియో, జూలై 18 పి టి ఐ)

భారత దేశంలో అధికారికంగా పర్యటించవలసినదిగా ప్రధాని ఇందిరాగాంధీ అందజేసిన ఆహ్వానానికి ప్రెసిడెంట్ టిటో అంగీకరించారు.

మచిలీపట్టణం సైంటిఫిక్ కంపెనీలో తాత్కాలికంగా 600 మందికి నిరుద్యోగ స్థితి

మచిలీపట్టణం, జూలై 18 (పి టి ఐ)

విద్యుచ్ఛక్తి కొరతవల్ల ఇక్కడి సైంటిఫిక్ కంపెనీలో నిల్వదిలోని 72 మందితోసహా సుమారు 600 మందికి తాత్కాలికంగా ఉద్యోగాలనుండి తొలగించినట్టు తెలుస్తున్నది

మామూలుగా పరిశ్రమకు విద్యుచ్ఛక్తి సరఫరా జరగనప్పుడు జరిగి వారిని పనిలో దిగుకోగలమని యాజమాన్య వర్గం తెలిపింది.

ఈ విషయంలో జోక్యంచేసుకోవలసి వచ్చినదిగా కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి, లేబర్ కమిషనర్ కూ నిల్వంది సంఘప్రతినిధులు తంతి పంపారు.

ఈ నెలలో వర్షాలు పడకపోతే శిస్తు మాఫీకి విజ్ఞప్తి

కృష్ణాజిల్లా ఆహార సలహా సంఘం తీర్మానం

మచిలీపట్టణం, జూలై 18 పి టి ఐ)

ఈ నెలాఖరులోగా వర్షాలుపడడం జరగకపోతే శిస్తు వసూలుచేయరాదని ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణాజిల్లా ఆహార సలహాసంఘం తీర్మానించింది.

వ్యవసాయ కూలీలను ఇతరులకు తవ్వడానికిగాను తక్కావి రుణాలు మంజూరుచేయాలని కూడా ప్రభుత్వానికి ఈ కమిటీ విజ్ఞప్తి చేసింది

నిల్వలు చాలా తక్కువగా ఉన్న కారణంగా కృష్ణాజిలావాసులు అక్కడ్కళ్ళ రకం కూడా కొన్ని రకాలుగా చేయరాదని కూడా ఈ కమిటి తీర్మానించింది.

కామన్వెల్త్ నుండి నిష్క్రమించగలనని జాంబియా హెచ్చరిక

లూసాకా, జూలై 18 (రాయిటర్)

రొడీషియా సమస్యపట్ల బ్రిటన్ ప్రదర్శిస్తున్న వైఖరికి నిరసనగా కామన్వెల్త్ నుండి వైదొలగగలమని జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా హెచ్చరించారు.

ఆగ్నేయాసియా దేశాల స్వాతంత్ర్య రక్షణకు అగ్రరాజ్యాల హామీ

ప్రెసిడెంట్ డీగాల్ సూచన

పారిస్ జూలై, 18 ఎ.ఎఫ్.పి

ఆగ్నేయాసియా దేశాల వ్యవహారాలలో విదేశాల జోక్యానికి స్వస్తి చెప్పాలని, వియత్నామ్‌పై అంతర్జాతీయ సమావేశం జరపవలసిన ముందు చర్యగా యీ దేశాలు, వివిధ పక్షాలు బయటివారు కూడా చెయ్యాలని ప్రెసిడెంట్ డీగాల్ విజ్ఞప్తి చేసారు.

ఫ్రాన్స్‌లో పర్యటిస్తున్న లావోస్ రోజు గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ ఆగ్నేయాసియా దేశాల వ్యవహారాలలో జోక్యంచేసుకోకుండా ఆదేశాల సమగ్రతను కాపాడగలమని అగ్రరాజ్యాలు బదు హామీ ఇవ్వాలని ప్రెసిడెంట్ డీగాల్ సూచించారు.

ఆగ్నేయాసియాలో యుద్ధ జ్వాలలు విదేశాల జోక్యం వల్ల చేలరేగుతున్నాయని. యీ యుద్ధానికి స్వస్తి చెప్పడానికి జరిగే అంతర్జాతీయ చర్చలలో పాల్గొనడానికి ఫ్రాన్స్ సిద్ధంగా ఉన్నదనికూడా డీగాల్ అన్నారు,

వర్షాలులేక వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో ఆందోళనకర పరిస్థితులు

వరంగల్, జూలై 18 పిటిఐ

ఇంతవరకు వర్షాలు లేనందున వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెరువులలో నీటిమట్టం మామూలుకన్న తగ్గిపోయింది. బుందినీటికి కూడా తీవ్రమైన కొరత ఏర్పడే సూచనలు కనుపిస్తున్నాయి

మరికొన్ని రోజులలోనైనా వర్షాలు పడకపోతే జిల్లాలో తీవ్ర అనావృష్టి పరిస్థితి ఏర్పడగలదని వరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పి. ధర్మారెడ్డి అన్నారు.

ఆహారధాన్యాలు ఇతర నిత్యావసర వస్తువులు ప్రజలకు సరిగా సరఫరా జరిగే విధంగా ప్రభుత్వంగట్టి ఏర్పాట్లు చేయాలని ఆయన చెప్పారు.

గ్రామాలలో చౌకధరల దుకాణాలను ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

భూగర్భజలాల అభివృద్ధికి అవకాశాలను కనుగొనడానికై నిర్దేశిత ప్రదేశాలలో బావుల తవ్వకం, డ్రిల్లింగ్ కార్యకలాపాలను ప్రారంభించాలని ఆయన సూచించారు గ్రామాలకు వచ్చు గ్రాంటును సరఫరా చేయాలని కూడా కోరారు.

పంచాంగం

గురువారం, జూలై 14

శ్రీమన్మన్మథనామసంవత్సరదక్షిణాయణ వర్షఋతు మిథునమాసశుక్లపక్షం సప్తమి రా. 8-56 వరకు తదుపరి అష్టమి తెల్లవారు 3-31 వరకు తదుపరి నవమి తెల్లవారు 5-11 వరకు తదుపరి దశమి పగలు 6-14 వరకు తదుపరి ఏకాదశి పగలు 8-56 వరకు తదుపరి ద్వాదశి పగలు 11-11 వరకు తదుపరి త్రయోదశి పగలు 1-31 వరకు తదుపరి చతుర్దశి పగలు 3-51 వరకు తదుపరి పౌర్ణమి పగలు 6-14 వరకు తదుపరి పాడ్యమి పగలు 8-58 వరకు తదుపరి విదియ పగలు 11-11 వరకు తదుపరి తదియ పగలు 1-31 వరకు తదుపరి చవితి పగలు 3-51 వరకు తదుపరి పంచమి పగలు 6-14 వరకు తదుపరి షష్ఠి పగలు 8-56 వరకు తదుపరి సప్తమి పగలు 11-11 వరకు తదుపరి అష్టమి పగలు 1-31 వరకు తదుపరి నవమి పగలు 3-51

వాణిజ్యభూమి

యూనిట్లపై నిరుటికన్న హెచ్చు డివిడెండు ప్రకటన

యూనిట్ ట్రస్ట్

బొంబాయి జూలై 12

ఈ సంవత్సరం జూన్ నెల 30 వ తేదీతో అంతమైన సంవత్సరానికి యూనిట్ ఒక్కటికి 7 శాతం డివిడెండు మ యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా నేడు ప్రకటించింది. యూనిట్ హోల్డర్లకు ప్రతి 10 రూపాయల యూనిట్కు 70 పైసల తొప్పున చెల్లించబడుతుంది. యూనిట్ ట్రస్ట్ ప్రారంభమై ఈ తేదీనాటికి రెండు సంవత్సరాలయింది. మొదటి సంవత్సరం ప్రతి 10 రూపాయిల యూనిట్కు 6.1 శాతం డివిడెండ్ ప్రకటించబడింది.

యూనిట్ద్వారా వచ్చిన ఆదాయం పై వెయ్యిరూపాయిలవరకు ఆదాయపు పన్ను తెల్లించిన సవరంలేదు కనుక మొత్తంమీద ప్రతియూనిట్కు 8 97 శాతం ఉండగలదని ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఆర్. ఎన్. భట్ నేడు పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

ఈ సంవత్సరం సెప్టెంబరు నెలాఖరు నాటికి ఈ డివిడెండ్లు హామీదారులకు యూనిట్ హోల్డర్లకు (సుమారు ఒకలక్ష 32 వేల మంది) పంపడం జరగగలదని శ్రీ భట్ అన్నారు.

పొదుపు: జీవిత భీమాపథకం, పిల్లల జీవితపు పథకం, పొదుపుపథకంవంటి పథకాలను ప్రవేశ పెట్టడానికి ట్రస్ట్ యోచిస్తున్నట్లు కూడా శ్రీ భట్ చెల్లడితేశారు.

కొద్దికాలంక్రితం ప్రారంభించబడిన "వికాస్ పెట్టుబడి పథకం"లో సుమారు 5 వేలమంది చేరినట్లు అయిన కె ల్లడి తేశారు.

గత సంవత్సరంలో యూనిట్ ఆదాయము 158 లక్షల 46 వేల రూపాయలుగా ఈ సంవత్సరం 181 లక్షల 76 వేల రూపాయలు.

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు, జూలై 12

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజీలో ప్రిఫరెన్స్ షేరులు జాబితాలోని పిక్చర్స్ పేపర్స్ షేరుల ధర 4-48 పెరిగి నేడులు నూరింది.

మిగిలిన అన్ని షేరులకు షేరులు ధరలు స్థిరంగానుండి పెరుగుదల ధరల స్థాయిలో ఉన్నాయి.

ముగింపుధరలు (జూలై 12)

అడ్డివరి షేరులజాబితా:-

బెస్ట్ యుయిల్స్:- అజమ్ జాహి 55-00, డి బి ఆర్. 72-50, ఎం. ఎస్. కె 1-37. పిరి సిల్క్ 6-25. ఉస్మాన్ సాహి 35-50, సూర్యలక్ష్మి 10-00, ఎమ్మిగనూరు స్పిన్నింగ్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 10-00 వెస్ట్ కన్ బెస్ట్ యుయిల్స్ 100-00, విజయాస్పిన్నింగ్ 7-50, అంధ్రాసూటన్ 100-00.

పేపర్స్:- నిర్మూర్ పేపర్స్ 12-12.

ముగర్స్:- నిజామ్సుగర్స్ 50-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్యూటికల్స్ 15-00, కెమికల్ ఫెర్టిలైజర్స్ 6-75. ఐయోకెమికల్ అండ్ పిఠాపురం 4-40, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12 హిందుస్తాన్ పోటిషర్స్ 100-00 హిందుస్తాన్ పోటిషర్స్ కొంతభాగం చెల్లించినది 50-00.

మిశ్రమజాబితా:-సింగరేణి కాలరీస్ 8-40, వజీర్ సుల్తాన్ 88-00, తుంగభద్రా ఇండస్ట్రీస్ 11-25 రోలర్ ఫ్లోర్ 5-75 హైదరాబాద్ పోటరీస్ 12-00 అమ్మోనియా సిమెంట్స్ 53-00, వజ్రమ్ సిమెంట్స్ 92-00 ఇండియన్ టెలా టోటర్స్ కొంతభాగం చెల్లించినది 50-00 ఆటోపిన్ లిమిటెడ్ 45-00. ఉపాధ్రిప్ తరేపన్ 10-00.

ఇంజనీరింగ్స్:-అల్విన్ మెటల్స్ 11-00 మోటర్స్ ఇండియా 10-00,

ఆంధ్రా ఫౌండ్రి 10-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00, 4 1/2 శాతం (1974) 88-00 4 1/4 శాతం (1970) 88-00 (1967) 88-00. 4 శాతం (1967) 94-00, (1968) 94-00 (1969) 92-00; (1971) 86-00. 5 1/2 శాతం (1977) 98-00.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00 4 1/4 శాతం (1970) 92-00. 4 3/4 శాతం (1975) 94-00. 5 శాతం (1976) 98-00.

డిబెంచర్లు:- తుంగభద్ర ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

ప్రిఫరెన్స్ షేరులజాబితా:-

నిజామ్సుగర్ 5 శాతం 17-62 నిజామ్ సుగర్ 4 శాతం 14-02 పిర్యూర్ పేపర్ 6 శాతం 81-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 82-00. పిరి సిల్క్ 6 శాతం 125-00, వజ్రమ్ సిమెంట్ 9 8 శాతం 92-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.8 శాతం 100-00. అంధ్రా ఫౌండ్రి 9.5 శాతం 10-00, తెలంగాణా స్పిన్నింగ్ 9.8 శాతం 10-00, విజయా స్పిన్నింగ్ 9.5 శాతం 100-00, జ్యోతి సిమెంట్ 9.8 శాతం 100-00.

కాటన్ టెక్స్టైల్స్ 10-81. ఒరిస్సా సిమెంట్ 11-72. కేశోరామ్ ఇండస్ట్రీస్ బోనస్) 20-62. ఓరియంట్ పేపర్ 82-25 రోహ్టాస్ ఇండస్ట్రీస్ 7-91, కెమ్ స్టీయిల్ కెమికల్ 18-10.

బాండ్ క్లియర్డ్ సెక్యూరిటీలు:-

3 శాతం రుణం 1966 58-80, 3 శాతం 1970-75) 66-80. 4 శాతం రుణం (1972) 95-75. 4 శాతం రుణం (1981) 89-40.

బ్యాంకులు:- పంజాబ్ నేషనల్ బ్యాంకు 28-75. యునైటెడ్ (10-00) 7-84.

కాటన్స్:-భారత్ కామర్స్ 16-66 హోలార్ 18-50. ఇయర్ 11-25. మ్యాచిలోరియా 0-37.

లోగ్ - సెంట్రల్ ఇండియా 7-91 సెకెట్రేడ్ ఫ్లాట్ 112-00, బాబ్ కరప్పురా 7-87 ఫ్లాండర్స్ 6-50 వెస్టర్న్ కెమికల్ 7-28.

ఇవిధవారు:- ఇండ్ బిడ్ 105-50 భార్గా 9-87 రిలయన్స్ 6-94 (శ్రీ ఆ బిలా 15-00. యూనియన్ 70-75

ఇంజనీరింగ్స్:1 బిట్రానియా 7-87 హిందుస్తాన్ వైర్ లిమిటెడ్ 10-25 జయ్ 13-37. మార్షల్స్ 2-84 ఫ్లాంట్ ఫ్లీల్స్ 19-91

మిశ్రమజాబితా:- అశోకా సిమెంట్స్ 7-60. బాల్మియా 18-03 బోన్ వ్యాలీ 2-75. కెమికల్స్ అండ్ ఫార్మ్స్ 24-75 ఇండియన్ ఎక్స్ప్లోజివ్స్ 27-62 ఫోస్పేట్ 198-00 ఆఫల్ పూర్ ఎలక్ట్రిక్ 1-19. రుబీకెమికల్ 16-06 ఆఫాసిమేటెడ్ బ్యాటరీ 19-56. భారతివిధ 4-12 బిటిమ్ సెయింట్స్ 20-06 ఆల్ అగ్రియా 5-00: గుడ్ ఇయర్ 22-19 హిందుస్తాన్ అల్యూమినియమ్ 18-75 హిందుస్తాన్ లివర్ 24-19, ఇండియల్ టూలాలో 9 50 ఇండియన్ అల్కలీస్ 17-12, కె కె. సింథెటిక్స్ 41-94. కెమ్ ప్రోడక్ట్స్ 10-00. మెటల్ డిస్ట్రిబ్యూటర్స్ 6-75. సేమవత్ ఇన్సులేటెడ్ కేబుల్ 22-62 సేమవత్ ప్లాండర్డ్ డంకన్ 87-00 సేమవత్ టూలాలో 12-12 ఫిలిప్స్ ఇండియా 26-62 ఎస్ ఎస్. డంకన్ 14-75. సా బి సి 13-87. ఫిర్ ఫిర్క్ 6-28. యూనివర్సల్ కేబుల్ 12-87 యూనివర్సల్ ఎలక్ట్రిక్ 7-75. కె.గాల్ పేపర్ 28-25. వెర్నూర్ 11-62 ప్రాగ్ ప్రోడక్ట్స్ 9-56. టిటామన్ పేపర్ 8-00, ఇండియాబ్లీ మ్యషిన్ 7-21.

ముగర్స్:- శ్రీ హనుమాన్ 10-00 టి- మహాలక్ష్మి 31-00. మార్గ కెట్స్ హోప్ 18-44 పత్రకోలా 195-00 సహాయ్ 18-94.

ప్రిఫరెన్స్ షేరులజాబితా:-

గౌరిపూర్ జనతా 88-00 కన్ కనడా 71-00, లాన్స్ డౌన్ 88-50 జాలియా 7-19.

కలకత్తా ఎలక్ట్రిక్ 8-00, ఇండియన్ బరన్ 74-00.

పర్తి మార్కెట్

బొంబాయి, జూలై 12

గత కొన్నివారాలుగా బొంబాయి పత్తిమార్కెట్ లో కొనసాగుతూ వచ్చిన కాయిదాధరలలో పెరుగుదల ధోరణి నేడు కట్టుబడి తగ్గుదల చూపాయి. బొంబాయిలో నీటి కొరత, వర్షాభావం వల్ల నీటిని విల్వపరచేనిమిత్తం రేపటి రోజున బొంబాయిలోని ప్రారిశ్రామిక సంస్థల వన్నింటిని మూసివేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ఈ తగ్గుదల ధోరణికి దోహదమిచ్చాయి. ప్రారంభదశలో తగ్గుస్థాయిలో ఉన్న ధరలు క్రమేణా మరింత తగ్గాయి. మొత్తంమీద 800 బేళ్ళ వ్యాపారం జరిగింది.

బి.సి.సి. విదర్భ ఎమ్.సి. వీర్ బార్ (అగస్టు) ప్రారంభ ధర 926-50 కనిష్ట ధర 923-00 ముగింపు ధర 925-50

ట్రెజరీ బిల్స్

బొంబాయి, జూలై 12

జూలై 4 నుండి 9 వరకు 35 కోట్ల, 81 లక్షల రూపాయల మేరకు భారత ప్రభుత్వ ట్రెజరీ బిల్లులు (91 రోజులు) అమ్మబడినట్లు రిజర్వ్ బ్యాంక్ నేడు ఒక పత్రికా ప్రకటనలో వెల్లడి చేసింది.

జూలై 8 నేడేతో అంతమైన వారానికి 170 కోట్ల రూపాయిలు విలువచేసే భారతప్రభుత్వ ట్రెజరీబిల్లులను రిజర్వ్ బ్యాంక్ తరపున కొనుగోలు చేయబడినాయి.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, జూలై 12

ఎక్స్ఛేంజి అవరణలో వర్షాభావనిమిత్తం పత్తియందరూ ప్రార్థనలు జరపవలసిన పోజరవడంతో నేడు బొంబాయిస్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఒక పావుగంట ఆలస్యంగా ప్రారంభమైనది.

నేటి వ్యాపారంలో కొన్ని ప్రముఖ కంపెనీల షేరుల ధరలు తగ్గుదల చూపాయి.

కాటన్ మిల్స్ అన్నవరి షేరుల ధర 1-75 తగ్గి 158-75 వద్ద ముగియగా సెంచరీమిల్స్ షేరులధర 9-50 తగ్గి 550-50 వద్ద స్టాండర్డ్ మిల్స్ షేరుల ధర 11-00 తగ్గి 898-00 వద్ద ముగిసాయి.

పెండి ధర

బొంబాయి, జూలై 12

పెండి రెడిధర కిలోగ్రాముకు 4 రూపాయలుతగ్గి 841-00 వద్ద ముగిసింది.

బొంబాయిమార్కెట్

మంగళవారం, 12-7-1966

పెండి రెడి	84-200
లవంగాలు	295-50
పుదీన	89-00
పొదరపం	7100
కర్పూరం	25-00
మిరియాలు	240-00
కొబ్బరి మూట	42-50
మూటెగింజలు రెడి	
వేరుసెనగ పెద్దవి	107-50
నిజాం	108-50
కోరమాండల్ రెడి	114-00
అవిసె చిన్నవి	88-00
అవిసె పెద్దవి రెడి	88-50
అవిసెమూట రెడి	89-00
ఆముదాలు (మద్రాసు)	66-00
ఆముదాలు పెద్దవి	65-50
వేరుసెనగ మూట	45-75
ఆముదం (మొదటి)	33-00
ఆముదం(రెండవ)	29-25

కృత్రిమ వర్షానికై బొంబాయిలో ప్రయోగాలు

బొంబాయి జూలై

కృత్రిమ వర్షాలకు సంబంధించి బొంబాయిలో ప్రయోగాలు జరపవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించిన మేరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఈ ప్రయోగాలు నిర్వహించే నిమిత్తం పైలట్లను, పారిశ్రామిక పరిశోధనా మండలికి చెందిన ఉన్నతాధికారిని బొంబాయికి పంపమని కాను ఆశేంద్రనాథ్ మ్యాడిల్లోలోని పిలిక్స్ జాతీయ ఎలోకేటరీ అధికారి శ్రీ లలితమోహన్ తనకు లేఖ ద్వారా తెలియచేశారని శ్రీ నాయక్ చెప్పారు ఆ ఉన్నతాధికారి పేరు డా. కె ఆర్. తల్వార్ కృత్రిమంగా మేఘాలు సృష్టించి వాటిని వర్షింపచేసే విషయాలకు సంబంధించిన పరిశోధనా విభాగానికి ఆయన అధిపతి

ప్రయోగాల నిర్వహణ కార్యక్రమానికి సహాయ పడవలసినదిగా పూనా లోని వాతావరణ మనిక కేంద్రం అధికారిని మాడా సహకరించు ముఖ్యమంత్రి తెలియచేశారు

తెనాలివద్ద ఇంజన్ పట్టాలు తప్పిన సంఘటన

తెనాలి, జూలై 12 (పి టి ఐ)

రాత్రి - విజయవాడ పాసెంజర్ రైలు ఇంజన్ కు రెండు ఇంజన్ ఇంధ్యాన్ తెనాలి దక్షిణ క్యాబిన్ వద్ద పట్టాలు తప్పింది

ప్రమాదంలో ఎవ్వరికీ గాయాలు తగలలేదు.

ప్రమాదవశాత్తుగా నిన్నరాత్రి రేపల్లె వెళ్ళవలసిన ప్రయాణీకుల రద్దుచేసారు.

పంట పరిస్థితిపై అంచనాకు త్వరలో ప్రత్యేక విభాగం

న్యూఢిల్లీ జూలై 12 (యు ఎన్ ఐ)

దేశంలో పంటపరిస్థితి ముందుగానే అంచనావేసేనిమిత్తం వ్యవసాయశాఖలో త్వరలోనే ప్రత్యేకవిభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. పంటలు ఎలా ఉన్నాయనే విషయాన్ని గురించి దేశంలోని అన్ని ప్రాంతాల నుండి సమాచారాన్ని సేకరించి ఈ అంచనాలను సిద్ధం చేసారు కొరత పరిస్థితి నెలకొనేటట్టు ఉన్నే ముందుగా నివారణ చర్యలు తైకొనడానికి దీనివల్ల వీలుకలుగుతుంది

ప్రతి కేసునూ తిరిగి విచారించనవసరం లేదు

అసెంబ్లీలో సభ్యులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 12

పోలీసు దర్యాప్తు జరిగే ప్రతి కేసును గురించి తిరిగి విచారణ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అడగవద్దని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో విజ్ఞప్తి చేసారు.

ప్రతిరోజూ పోలీసులకు వచ్చే వేలాది ఫిర్యాదులపై పునర్విచారణకు ఉత్తర్వులు ఇవ్వడం సమంజసమూ కాదు. సాధ్యమూకాదు అని ముఖ్యమంత్రి అన్నారు.

కొన్ని రాజకీయ సంబంధమైన కేసులపై కొన్ని సందర్భాలలో పునర్విచారణ జరిపించవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు. ఐతే నందిన న్యాయ నిర్వహణ న్యాయ పరిపాలనా వ్యవహారాలు వాటంతట అవి జరిగిపోవాలని ఆయన సూచించారు.

వరంగల్ జిల్లాలోని కొంచాపురం గ్రామంలో లూటీ జరిగినదన్న కేసుపై పునర్విచారణ జరిపించాలని ప్రశ్నోత్తరాల సమయంలో కొందరు సభ్యులు చేసిన సూచనను ప్రస్తావించి ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

ఫిర్యాదు విచారణ మైనదని పోలీసు దర్యాప్తు ఫలితంగా వెల్లడైనట్లు హోంమంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ చెప్పిన మీదట సభ్యులు పై విజ్ఞప్తి చేసారు.

స్పీకర్ ప్రశ్న

ఒకానొక పోలీసు అధికారి పక్షపాతంగా వ్యవహరించలేదని గౌరవసభ్యుడొకరు తెలుపుతున్నప్పుడు తిరిగి విచారణ జరిపించడం అవసరం కాదా అని స్పీకర్ శ్రీ బి. వి. నర్సారెడ్డి ముఖ్యమంత్రిని అడిగారు.

ఈ విషయంలో స్పీకరు అభిప్రాయంతో తాను ఏకీభవించడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. హత్య, దోపిడి, గృహదాహహింసవంటి సంఘటన లనుగురించి. ఒక పిటిషన్ గాని లేక ఫిర్యాదుకాని అధారంచేసుకుని పునర్విచారణకు ఉత్తర్వులు యిస్తే ప్రభుత్వమే అట్టి ఫిర్యాదులకు బలం ఇచ్చినట్లవుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

చట్టంప్రకారం, న్యాయం జరగకే దనుకున్నవారికి సివిల్ కోర్టుకు వెళ్ళే హక్కు ఎప్పుడూఉంటుందని శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఈ సందర్భంలో పేర్కొన్నారు.

సమితి అధ్యక్షునిపై బి. డి. ఓ. ఫిర్యాదు

వెల్లూరు జిల్లాలోని కురుకొండ పంచాయతీ సమితి అధ్యక్షుడు ఒక రెక్కుమను అక్రమ వి యోగం చేసినట్లు గూడూరు బ్లాక్ డెవలప్ మెంట్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేసారని శ్రీయుతులు జి పి కొండయ్య టి. కె. ఆర్. శర్మ ఎమ్. వేమయ్యగారలు అడిగిన ప్రశ్నకు సమాధానంగా సహకార మంత్రి శ్రీ కోట రామస్వామి తెలియచేసారు. ఈ వ్యవహారాన్ని గురించి ఇంకా దర్యాప్తు జరుగుతున్నట్టు మంత్రి చెప్పారు.

తృతీయ ప్రణాళిక కాలంలో పంపులద్వారా నీటి సరఫరా చేయడానికి ఉద్దేశించిన 969 పథకాల దరా పునకు ప్రభుత్వం మంజూరు చేసినదని ఆ దులో పదిపథకాలను అమలుజరిపారని మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు ప్రజలు కొంత వ్యయం భరించాలన్న నిబంధనవల్ల కేంద్ర ప్రభుత్వం సహాయం తక్కువ కావడువల్ల, కేంద్రప్రభుత్వం మంజూరు లభించడంలో జాప్యంవల్ల పథకాల అమలు శీఘ్రగతిని జరగలేదని ఆయన వివరించారు. పదులతలకు తక్కువ ఖర్చుజరిగే పథకాల విషయంలో కేంద్రం నుండి మంజూరు కొందవసరం లేదని ఇటీవలే ఢిల్లీనుండి వివరణ వచ్చినదని ఈ నిర్ణయం సత్వరంగా పథకాల అమలుకు ఉపయోగపడగలదని ఆయన అన్నారు.

యు. పి. బిల్లు

(1 వ పేజీ తరువాయి)

రైతాదు. మిగతా ఫ్యాక్టరీలలోని కార్మికులు మామూలుగానే పనికి హాజరైనట్టు జిల్లా మెజిస్ట్రేటు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను పురస్కరించుకొని విద్యా సంస్థలనన్నిటిని మూసివేసారు.

పూర్తి రక్షణ కల్పిస్తామని అధికారులు హామీఇచ్చినప్పటికీ అలహాబాద్ లో బాబాపు అన్ని దుకాణాలూ మూసి ఉన్నాయి, సినిమా థియేటర్లు లో వగటి ఆట రద్దుచేశారు. పిటి బస్సులు నడుపనే లేదు. ఇతరచోట్లకు వెళ్ళేబస్సులు నడచినప్పటికి ప్రయాణికులు మాత్రం స్వల్ప సంఖ్యలోఉన్నారు. పాఠశాలలకు కళాశాలలకు, కొద్ది మంది విద్యార్థులు మాత్రమే హాజరైనారు.

ప్రభుత్వ కార్యాలయాలూ, పారిశ్రామికాలకు సంబంధించిన సంస్థలూ మామూలుగా పనిచేసినట్టు అధికారులు చెప్పారు.

అన్ని పట్టణాలలోనూ భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాట్లుచేశారు.

ప్రతిపక్ష నాయకుల అరెస్టు

అల్లీలోని కమ్యూనిస్టుపక్ష నాయకుడు జార్జిడ్ రాయ్, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. యం కెవర్జి, రాష్ట్ర ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ సాలిగ్రామ్ జైస్వాల్ తో బహు ముఖ్యమైన ప్రతిపక్ష నాయకులను పలువురిని అరెస్టు చేసారు.

లక్నోలో కరేమందిని అరెస్టుచేశారు. వారిలో కమ్యూనిస్టులే ఎక్కువ మంది ఉన్నారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసు, ఎస్.ఎస్ పి నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ ప్రభృతులను లోగడే అరెస్టుచేసినట్టు పాఠకులకు విదితమే.

బొంబాయిలో నీటి కొరతపట్ల ప్రధాని ఇందిర విచారం

బొంబాయి జూలై 12 పి టి ఐ)

బొంబాయిలో మంచినీటి తీవ్ర కొరత ఏర్పడినందుకు తన ప్రగాఢ విచారాన్ని వ్యక్తంచేస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ టెలిఫోనుద్వారా మహారాష్ట్ర ముఖ్యమంత్రికి టెలిగ్రామ్ పంపారు. ఈ సందర్భంలో [illegible] ప్రభుత్వ సహాయం [illegible] అవసరమైతే అడిగారు.

శీఘ్రగతిని కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలు

ప్రభుత్వానికి జాక్ లిప్స్ సిఫార్సు

న్యూఢిల్లీ జూలై 12

గర్భ నిరోధక పాధనం "లూపీ"ను కనుగొనిన డాక్టర్ జాక్ లిప్స్ను కుటుంబ నియంత్రణ కార్యక్రమంపై సలహాలు ఇవ్వవలసిందిగా భారత ప్రభుత్వం కోరింది ఇదు నిమిత్తం ఆయన దేశంలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక ఒకటి సమర్పించారు పది సంవత్సరాలలోగా కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు పరచాలని విధిగా కుటుంబాల సంక్షేమం (రిప్లాన్ మొత్తం దేశం దృష్ట్యా మా అభిప్రాయం పరుగుదలను అరికట్టడం అత్యవసరమని ఇందుకు వెనువెంటనే కృషి ప్రారంభించాలని డా. లిప్స్ తమ నివేదికలో తెలియచేశారు పదే పది సంవత్సరాలలో భారతదేశం జనాభా మరో 20 కోట్లు పెరిగితే పేద పోషణ భారం సహించడ భారతదేశానికి కాని భారత మిత్ర దేశాలకు కాని సాధ్యమయ్యే విషయం కాదు.

గర్భనిరోధకానికి లూప్ను ఎక్కువగా వాడడంలోకి తిమకుని రావడానికి వచ్చే రెండు సంవత్సరాలలో మా శీఘ్రకృషి జరిగాలని 1968 నుంచి ఏటా కనీసం ఒక కోటి మంది స్త్రీలు వీటిని పాటించేలా చెయ్యాలన్న లక్ష్యం పాటించాలని ఆయన సిఫార్సు చేశారు ఆలా జరిగితే దేశంలో జనాభా సంఖ్య తగ్గినప్పటికంగా 1969 నాటికి కలవరి అదాయం పెరిగే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు దేశంలో వివిధప్రాంతాలలో ఆసుపత్రులు ఔషధాలయాలు ఆరోగ్య కేంద్రాలన్నింటిలో లూప్ అమర్చే పరికరాలు చెయ్యాలని ఇటువంటి ప్రాథమ్యాలను గురించి వీటివల్లకలిగే ప్రయోజనం గురించి ఇంకా ఎక్కువగా ప్రచారం చెయ్యాలని డాక్టర్ లిప్స్ మాంచారు కుటుంబనియంత్రణకు సంబంధించిన విషయాలపై డాక్యుమెంటరీ చిత్రాలూ కథాత్మక చిత్రాలూ తీయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని డాక్టర్ లిప్స్ తమ నివేదికలో తెలియచేశారు ఒక వంక డాక్టర్లకూ మరోవంక ప్రజలకూ అవసరమైన సలహాలు ఇస్తూ మార్గదర్శకంగా నిలవడుకునాను ప్రతి రాష్ట్రంలోనూ కుటుంబనియంత్రణ శిక్షణ పరిశోధన సంస్థలు వెలుగొల్పాలని కుటుంబనియంత్రణ గర్భనిరోధక పరికరాలు మొదలైన అంశాలపై వచ్చిన గ్రంథాలన్నీ సేకరించి ఇటువంటి సంస్థలలో చిన్న గ్రంథాలయాలు ఏర్పాటు చెయ్యాలని ఆయన సిఫార్సు చేశారు కుటుంబనియంత్రణ కార్యక్రమాలను ఎంతవరకు అమలుజరిపారు దీని ఫలితాలు కూడా ప్రతి రాష్ట్రాలూ మీ విభాగాలను ఏర్పాటు చెయ్యాలని కూడా ఆయన సూచించారు ఈ రంగంలో పనిచేస్తున్న వైద్యులకూ ఇతర వైద్య సిబ్బందికి శిక్షణఇచ్చేందుకుగా మన కళాశాలా న్యూఢిల్లీ బొంబాయి నగరాలలో ఏర్పాటైన శిక్షణ సంస్థలలో జరిగిన కృషి ప్రశంసనీయంగా ఉన్నదనీ ఇటువంటి సంస్థలు ఒకటి రెండు దక్షిణాదిన కూడా నెలకొల్పాలనీ ఆయన సూచించారు

గర్భ పాతాల మూలంగా భారతదేశంలో ఏటా లక్షలాదిగా నేల మీద స్త్రీలు మరణిస్తున్నారనీ ఇది నిజంగా పెద్ద సమస్య అనీ ఇటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించడానికి సత్వరమే కృషి చెయ్యాలనీ కుటుంబ నియంత్రణను కట్టుదిట్టంగా అమలుపరచడం మూలంగానూ, ఇందుకు సంబంధించిన చట్టసవరణలను సడలించడం మూలంగానూ ఈ కృషి సులువు కాగలదని డాక్టర్ లిప్స్ తమ నివేదికలో నివేదించారు ప్రయివేటు డాక్టర్లు కూడా ఈ కార్యక్రమంలో చేయూత నివ్వడానికి వీలుగా ప్రతి రాష్ట్రంలోనూ వైద్యులతో సంప్రదింపులు ఏర్పాటుకావాలని కూడా ఆయన సూచించారు.

సమియుద్దీన్ మృతికి న్యాయవాదులసంతాపం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 12

రిపబ్లిక్ యిన జిల్లా జడ్జి శ్రీ సమియుద్దీన్ మహామూద్ మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ నేడిక్కడ సమావేశమైన హైదరాబాద్ సిటీ బార్ అసోసియేషన్ న్యాయవాదుల సంఘం తీర్మానించింది

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకై కేంద్రానికి విజ్ఞప్తి

అధికార తీర్మానానికి కౌన్సిల్ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 12

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన గురించి అనేక అమెరికన్ నిపుణుల బృందం సిఫార్సులను ఆమోదిస్తూ ఈ ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం వెంటనే నెలకొల్పుతూ నిర్ణయాన్ని ప్రకటించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన అధికారతీర్మానాన్ని రామ్ కిషన్ మండలి కేటిరాతి ఆమోదించింది

ఉక్కు ఫ్యాక్టరీల గురించి నిర్ణయం గైకొనడంలో జరుగుతున్న జాప్యంపట్ల ఆంధ్రులకు ఆందోళనను గమనించాలని ఈ తీర్మానంలో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు

ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రి పత్రికా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు

ఉక్కు ఫ్యాక్టరీ మన్యుకు రాష్ట్రంలో రాజకీయ ప్రతిపక్షం కక్షపూరిత వైఖరిలేదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు. రాష్ట్ర రాజధానులలో ఏర్పడిన గడ్డు పరిస్థితిని కాటుదాటి ముఖ్యమంత్రి ఈ సమస్యను 'తెప్పు' వలె ఉపయోగిస్తున్నారనే ఆరోపణను డాక్టర్ చెన్నారెడ్డి ఖండించారు.

కేంద్రంలో ఉన్న ఆంధ్రదాయకుల ఉపేక్షాభావంవల్ల ఈ విషయంలో నిర్ణయం గైకొనడంలో జాప్యం జరుగుతున్నదని కాంగ్రెస్ సభ్యుడు మాదాల కొండారెడ్డి అన్నారు

ఈ తీర్మానాన్ని ఆ కేంద్రం అంగీకరించని పక్షంలో ఈ తీర్మానం గ్రామపంచాయతీ తీర్మానం వలె మిగిలిపోతుందని కాంగ్రెస్ సభ్యుడు అప్పన్నశాస్త్రి అన్నారు

శ్రీయుతులు ఎస్. డి. ఎం. ప్రసాదరావు, వై. వి. కృష్ణారావు ఎ. కోటయ్య, వై. పి రంగారెడ్డి, ఎ. జోసెఫ్ జి పి కొండయ్య శాస్త్రి ఈ తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించారు.

పాకిస్తాన్ ఆర్థిక మంత్రి షోయబ్ కు ఉద్వాసన

రావల్పిండి జూలై 12 [ఎ పి]

పశ్చిమ రాష్ట్రాల అనుకూలవైఖరి గల ఆర్థిక మంత్రి మహమ్మద్ షోయబ్ను మంత్రివర్గం నుండి తొలగించడం తో ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ మంత్రివర్గం మార్పువిషయంలో పేడు మరొక చర్య కై కొన్నారు.

మహమ్మద్ షోయబ్ ఆగస్టు 3కి పదవీచేసిన తన మంత్రివర్గ కార్యక్రమాలను పదవీ వేసి ప్రపంచబ్యాంకు సలహాదారుగా చేరగలరని ప్రభుత్వప్రకటనలో పేర్కొన్నారు.

విదేశాంగమంత్రి భుట్టో జూలై 17. నేడిన రాజీనామా లేఖను అయూబ్ రాజీనామా ఆగస్టు30నుండి అమలులోకి వస్తుంది.

ఆరోపించిన నేరాలు చేసినట్లు పాక్ గూఢచారుల ఒప్పుకోలు

తీర్పు జూలై 15కు వాయిదా

శ్రీనగర్, జూలై 12

అనుమతి ప్రకారంలేకుండా యుద్ధ నిరమణరేఖను దాటివచ్చటం, ఆయుధాలను కలిగిఉండటం, విద్యుత్ దర్శనం నిర్వహిస్తున్న ప్రభుత్వ పిల్లలపై దౌర్జన్యం జరపటం మొదలైన నేరాలు చేసినట్టుగా ఇద్దరు పాక్ గూఢచారులు పై శ్రీనగర్లోని ప్రత్యేక న్యాయస్థానం నేడు నేరారోపణ చేయటం జరిగింది

నిందితులు తమ నేరాన్ని ఒప్పుకొన్నారు.

న్యాయస్థానం నిర్ణయము జూలై 15కు వాయిదా చేసింది. అరోజు తీర్పు చెబుతారు.

పాక్ గూఢచారులు తమను పట్టుకొన్న పోలీసు అధికారిని హత్యచేయటానికి [illegible]

[illegible]

BI-COLATES
REGISTERED TRADE MARK
STEARNS

బై-కోలెట్స్ స్టేరన్స్
మలబద్ధకాన్ని
సురక్షితంగా
సార్థకమగునట్లు
నివారిస్తుంది

సీసాలో 100 కాప్సూల్, ప్రిస్క్రిప్షన్లో 10 కాప్సూల్ తెచ్చిన అందరివద్ద లభించగలవు.

ఉత్పత్తిదారులు:
మార్టిన్ & హారిస్ ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా

MH-4 TE

ఇప్పటి నుంచి శీతల పరిశుభ్రకరమైన, ఆరోగ్యకరమైన స్నానానికి—వాడండి



ఎస్టెలా

ఎస్టెలాను
సరసమైన ధరకే కొనండి
'112' స్టాండర్డ్ సైజు :
62 పై. * ప్రతిపెట్టెకు.
'113' మీడియమ్ సైజు :
55 పై. * ప్రతిపెట్టెకు.
* స్థానికపన్నులను మినహాయించి
పీకటిలో మీ చేతికాడు
ఎస్టెలా బ్యాటరీస్ లిమిటెడ్

పాధ్యపడని వ్యాధులచే
రక్తహీనులైన
స్త్రీ పురుషులకుశుభవార్త

ఈ దినమే 24 గంటలలో 24 సంవత్సరాల వ్యాధినైన, తమ నశించిన శరీర ఆరోగ్యము తిరిగి పూర్వస్థితికి శరీరము పొందవలెనన్న విశ్వ మహత్ తెచ్చిన 24 సంవత్సరాల అనుభవము కల్గిన డాక్టర్ లాబాగారితోకలిసి సంతృప్తికర ఆరోగ్యజ్యోతి పొందండి. వ్యాధి పీడ వారణమువల్ల వచ్చిబాధలే వస్తుంటే కాళ్ళకి, పొట్ట గడ్డకట్టడానికి, నిద్ర స్థలనము, వీర్య స్థలనము ఆయుక్తి మారు గాక సమస్యకంతో చికిత్స పొందండి. సరముల బలహీనత (పైల్స్) ఒక వారములో నివారణ, ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు, జబ్బులు కూడా రాకుండా శ్రద్ధతో పరిశీలించి గలదు. అత్యుత్తమమైన వైద్యబలాన్ నివ్వగలదు. నిలిచి కూడా చికిత్స జరుపబడును. అన్ని చికిత్సలు రహస్యముగా నుంచబడును.

నోటు:- ఏ మనుష్యుని శరీరము పై తెల్లని పూత పూసి యున్నచో అది నమ్మకములో బాగుచేయబడును. స్త్రీ గుప్తవ్యాధి బయటి రోగులలో మాత్రము బాగు చేయబడును.

మేనేజర్ రానా క్లినిక్
పై, యం. సి. సి. బస్టాండు ఎదుట
బాలాయణగూడ
హైదరాబాద్-A. P.

తప్పక చూడండి!
రెండు నిండు గురడిలు
అనుబంధానికి
అందమైన నిర్వచనాలు

బిలా గోరీకా
పద్మశ్రీ దత్తుడు
ప్రత్యగాత్మ
సంగీతం రాజేశ్వరరావు
దీపక్-హైదరాబాద్
అఖరి రెండు రోజులు
2-00, 5-45, 9-30

వ్యవసాయాభివృద్ధికి రష్యా సహకారం

యంత్రాలసరఫరాకు, మరమ్మతు కేంద్రాల స్థాపనకు అంగీకరించినట్టు సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 12 (పి.టి.ఐ.)

భారతదేశంలో వ్యవసాయ, మత్స్య పరిశ్రమ అభివృద్ధి ప్రాజక్టులలో రష్యా సహకారంగురించి అంగీకారం కుదుర్చుకొన్న తరువాత కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాస్కోనుండి నేడు ఉదయం విమానంలో ఇక్కడికి తిరిగి వచ్చారు.

భారతదేశం, రష్యాలమధ్య గల వాణిజ్య సమస్యలపై మాస్కోలో చర్చలు జరిపి కేంద్ర వాణిజ్యమంత్రి మహామాయ్‌పా కూడా ఇదే విమానంలో తిరిగి వచ్చారు.

భారతదేశంలో వ్యవసాయంఅభివృద్ధి కరణలో సోవియట్ రష్యా తోడ్పడుతుంది.

15 లాక్షాలలో పెంకొల్పనున్న ప్రభుత్వ క్షేత్రాలకు యంత్ర సామగ్రి సరఫరా చేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించినదని కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ తెల్పారు

వ్యవసాయ క్షేత్రాలలో ఉపయోగించే యంత్రాలు, ట్రాక్టర్లు మరమ్మతు కేంద్రాలకు అవసరమైన యంత్ర సామగ్రిని సరఫరా చేయడానికి కూడా సోవియట్ యూనియన్ అంగీకరించినదని అయన తెల్పారు.

తొలిదశలో రాష్ట్రానికి ఒక మరమ్మతు కేంద్రం చొప్పున ఏర్పాటు చేసి ఆ తర్వాత ఈ కార్యక్రమాన్ని విస్తరించడంజరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

వ్యవసాయ రంగంలో పరిశోధనా కార్యక్రమంలో కూడా సోవియట్ యూనియన్ సహకరిస్తుందని సముద్రంలో చేపలు పట్టడానికి ఉపయోగించే పడవల నిర్మాణం విషయంలో కూడా సహకరించడానికి సోవియట్ యూనియన్ అంగీకరించినదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

భూగర్భజలాల సర్వే విషయంలో సహకారంగురించి మాస్కోలో సోవియట్ సహకారంగురించి మాస్కోలో సోవియట్ అధికారులతో చర్చలు జరిపామని అయన తెల్పారు.

తన మాస్కో సందర్శనవల్ల ఎంతో ప్రయోజనం సమకూరినదని అయన చెప్పారు.

రష్యాలో ఉండగా శ్రీ సుబ్రహ్మణ్యం ఖార్కోవ్, రోస్టోవ్ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు.

ఈనెల 15న దేశవ్యాప్తంగా లారీ యజమానుల సమ్మె

కాన్పూర్, జూలై 18 యు ఎన్ ఐ

ఈనెల 15వ తేదీన దేశమంతటా సుమారు 1 75 000 మంది లారీ యజమానులు సమ్మె చేయడానికి నిశ్చయించారు. ఇందువల్ల ప్రభుత్వానికి పన్నుల రూపంలో 25 లక్షల రూపాయల ఆదాయం తగ్గుతుంది

ఉత్తరప్రదేశ్ లారీ యజమానులు 11 రోజులుగా జరుపుతున్న సమ్మెపట్ల సానుభూతి సూచకంగా దేశవ్యాప్తంగా సమ్మెకు నిర్ణయించినట్టు ఉత్తర ప్రదేశ్ లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ బల్వంత్‌సింగ్ భాటియా నేడు ప్రకటించారు.

ఆఫ్రికాలోని వలసలపై థాంట్‌తో చర్చలకు పోర్చుగల్ సంసిద్ధత

ఐక్యరాజ్యసమితి, జూలై 18 (ఎ.ఎఫ్.పి)

ఆఫ్రికాలోని తన వలసలకు సంబంధించిన కొన్ని విషయాలను గురించి సమితి కార్యదర్శితో చర్చలు జరపడానికి పోర్చుగల్ సంసిద్ధత తెలియజేసింది.

పోర్చుగల్ విదేశాంగ మంత్రి అల్బర్టో నోగీరా నిన్న ఈ విషయాన్ని ప్రకటించారు.

వచ్చే అక్టోబర్ నెల మధ్యభాగంలో, జనరల్ అసెంబ్లీ చర్చ అనంతరం ఈ సంభాషణలు జరగవచ్చు.

అండమాన్ దీవుల్లో నౌకాదళ స్థావరం

అడ్మిరల్ ఛటర్జీ ప్రకటన

డెహ్రాడూన్, జూలై 18

అండమాన్, నికోబార్ దీవులలో బృహత్తర నౌకాదళ స్థావర నిర్మాణం జరుగుతున్నదని నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ఎ. కె. ఛటర్జీ ఇక్కడ ప్రకటించారు.

భారతదేశ తూర్పుతీరంలోని విశాఖపట్నం వద్ద కూడా నౌకాదళ స్థావర నిర్మాణం జరుగుతున్నది

యుద్ధనౌకలకు తోడు జలాంతర్గాములను కూడా త్వరలో సమకూర్చుకోగలమని అయన పేర్కొన్నారు

మజ్‌గామ్ డాక్స్‌లో వేగంగా పయనించే చిన్నతరహా యుద్ధనౌకల ఉత్పత్తి కార్యక్రమం పురోగమిస్తున్నది. 1970 నాటికి తొలి యుద్ధనౌక సిద్ధమౌతుంది

రూపాయి విలువ తగ్గింపు నౌకాదళ విస్తరణ కార్యక్రమానికి అవరోధం కాలేదని. తీరభూమి పరిసర ద్వీపాల సమగ్ర పరిరక్షణకై నౌకాదళాన్ని పటిష్టం చేయాలని ప్రభుత్వం దృఢంగా సంకల్పించినట్టు ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో శిక్షణా తరగతులు

హైదరాబాద్ జూలై 18

చిన్నరకం పరిశ్రమల శాఖాధికారులకూ ఆయా పరిశ్రమలకు చెందిన సూపర్‌వైజర్లకూ ప్రయోజనం ఉండేటట్లుగాను హైదరాబాదులోని లఘుపరిశ్రమల సేవాసంస్థవారు ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో వారికు వారాల పాటుశిక్షణతరగతులనడుపుతున్నారు. ఈ తరగతులు రేపు (జూలై 18న) మొదలవుతాయి హైదరాబాద్ నగరంలో ని ఆజమాబాద్ లో సాయంత్రపు అవధులలో రోజూ సాయంత్రం 6-30 నుంచి రాత్రి 8-30 వరకూ ఈ తరగతులు నుడుతాయి. వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ ఆర్థిక వ్యవహారాల డైరెక్టర్ శ్రీ డి. ఎ పా ఈ శిక్షణా తరగతులకు ప్రారంభోత్సవం జరుపుతారు ఈ శిక్షణ పొందడానికై చిన్న పరిశ్రమల శాఖాధికారులూ అక్కడి సూపర్ వైజర్లూ కలిసి వారావు యాభై అయిదుగురిని ఎన్నికచేశారు.

మంత్రుల స్థాయి చర్చలకు ముందుఅధికారులసమావేశం

పాకిస్తాన్‌కు భారత ప్రభుత్వ సూచన

న్యూఢిల్లీ, జూలై 12

మంత్రుల స్థాయి సమావేశాన్ని సానుకూలపరచే నిమిత్తం అధికారుల స్థాయిలో సమావేశాన్ని ఏర్పాటుచేయాలని భారతప్రభుత్వం అధికార పూర్వకంగా పాకిస్తాన్‌కు ప్రతిపాదించింది.

పాకిస్తాన్‌లోని మాజీ భారత హైకమిషనర్ శ్రీ కేవల్ సింగ్ ద్వారా పాకిస్తాన్‌కు ఈ ప్రతిపాదనను అందచేసినట్లు విదేశ వ్యవహారాలశాఖ అధికార ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

పాకిస్తాన్ నుండి సమాధానం ఇంకా రాలేదు

నగరంలో వర్షం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 12

బాబాపు రెండు నెలలుగా బాగా వరణం పొడిగా ఉన్న అనంతరం, జంట నగరాలలో తొలిసారిగా నేటి రాత్రి వర్షం కురిసింది.

వరంగల్ లో కూడా నేటి సాయంత్రం జల్లులు పడినట్టు పి.టి.ఐ విలేకరి తెలియచేస్తున్నారు.

అవినీతికి పాల్పడిన 12 మంది గెజిటెడ్ అధికారులపై చర్యలు

న్యూఢిల్లీ, జూలై 18

కేంద్రీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ శాఖలకు కేంద్ర చేర పరిశోధనశాఖకు చెందిన ప్రత్యేక పోలీసు సంస్థ విభాగం అవినీతికి పాల్పడినందుకు దుర్నడతకు గాను చర్యలు తీసుకోటానికి, గడచిన మే నెలలో 114 కేసులను అయాడిపార్టుమెంటులకు సూచించింది.

12 మంది గెజిటెడ్ ఆఫీసర్లు 128 మంది ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన కేసులివి

సమీక్షా కాలంలో 78 కేసులలో డిపార్టుమెంటు చార్జాలు శిక్షించడం జరిగింది 11 మంది గెజిటెడ్ ఆఫీసర్లను, 84 మంది ప్రభుత్వోద్యోగులను శిక్షించారు. ఒక గెజిటెడ్ ఆఫీసరుకు జీతం తగ్గించారు 10 మందిని వేరు విధంగా శిక్షించడం జరిగింది

నాన్ గెజిటెడ్ ఆఫీసర్లలో ఒకరిని ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేశారు. ఒకరిని ఉద్యోగంనుంచి తీసివేశారు. ఒకనిచేత రాజీనామా చేయించారు. ముగ్గురుకు హెచ్చరిక 11 మందికి జీతం తగ్గించారు. ఒకరికి ప్రమోషన్ ఆపేశారు. 37 మందికి ఇంక్రిమెంట్లు ఆపేశారు. 26 మందిని ఇతర పద్ధతులలో శిక్షించారు.

ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసరొకరు, హోటల్‌లో తాను ఆక్రమించిన గదులకు గాను అధికారరీత్యా తనకున్న పలుకుబడి వినియోగించి, హోటలో యజమానులకు తక్కువధరకు చెల్లించి మనూరు 1200 రూపాయలదాకా లాభం ఆర్జించినందున, ఒక వేళారిపాటు జీతపు జీతాన్ని, జీతపు స్కేలులో రెండు ఇన్‌క్రిమెంట్లు తగ్గించారు.

బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఒకరు. రూ 350 విలువచేసే ఇన్‌సూర్డ్ కవరొక దానిని ఆ కవరుపై వున్న చిరునామాదారునకు కాకుండా మరొకరికి అందచేసినట్టుగా తప్పుతెక్కి చూపించినందుకు. అతన్ని ఉద్యోగం నుంచి తొలగించారు.

స్థానిక సంస్థల సిబ్బందికి వైద్య సౌకర్యాల కల్పన ప్రతిపాదనపై పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 13

ప్రస్తుతం ప్రభుత్వోద్యోగులకు లభిస్తున్న వైద్య సౌకర్యాలను స్థానిక సంస్థల ఉద్యోగులకు లభింపజేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని శ్రీ వి విజయరామరాజు ప్రశ్నకు సమాధానంగా ఆరోగ్యమంత్రి శ్రీ ఎస్ ఆర్. వై. శివరామ ప్రసాద్ చెప్పారు.

నిజామాబాద్‌లో మంచినీటి ఎద్దడి

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాద్, జూలై 13

నిజామాబాద్‌లో మంచినీటికి తీవ్రమైన కొరత ఏర్పడింది. ఈ పట్టణానికి నీరు సరఫరాచేసే మంచిప్ప రిజర్వాయర్ పూర్తిగా ఎండిపోయింది. నిన్నటినుండి రోజుకు మూడు గంటలపాటు మాత్రమే నీరు సరఫరా చేస్తామని మునిసిపల్ అధికారులు ప్రకటించారు. అంటే ఉదయం రెండు గంటలపేపు, సాయంకాలం ఒక గంటపేపు మాత్రమే సరఫరా చేస్తారు. ఇప్పుడు సరఫరా అవుతున్న నీరు బురదకలిసి వాసనకొడుతూ ఉంది.

మస్కోలో భారత ప్రధానికి ఘనస్వాగతం

మాస్కో, జూలై 12 (పి.టి.ఐ)

సోవియట్ యూనియన్‌లో అధికార హోదాలో వాలుగు రోజులపాటు పర్యటించే నిమిత్తం నేడిక్కడికివచ్చిన భారత ప్రధాని ఇందిరా గాంధీకి అదరాభిమాన పూర్వకంగా ఘనమైన స్వాగత మిచ్చారు.

ప్రధాని ఇందిరాగాంధీ ముకుళిత హస్తాలై విమానంలోనుంచిదిగి వస్తుండగా అక్కడ దిగిన వారి హర్షధ్వానాలు చేశారు మాస్కోలో నేటి శీతోష్ణస్థితి మనోహరంగా ఉన్నది సూర్యకిరణాలు మబ్బు పరిశుభ్రతంగాదర్శనమిచ్చాయి

సోవియట్ ప్రధాని కోసిగిన్ ఎదురేగి శ్రీమతి ఇందిరాగాంధీతో కరచాలంచేసి "సోవియట్ యూనియన్‌లో మీకు స్వాగతం" అని అన్నారు.

సోవియట్ శాసన ప్రధాని ఇందిరాగాంధీ చుట్టుముగి వున్నగులాబీలు సమర్పించారు

పైనికదళాల గౌరవ వందనం స్వీకరించిన పిమ్మట దౌత్య వర్గానికి చెందిన వారిని విమానాశ్రయానికి వచ్చిన భారత జాతీయులను ప్రధాని ఇందిరాగాంధీ కలుసుకొన్నారు. లెనిన్ హిల్స్‌పై ఏర్పాటైన తమ విడిదికి భారత ప్రధాని బయలు దేరారు.

భారత సోవియట్ పతాకాలతో వీధులను అలంకరించారు. స్వాగత బాణాలతో కూడిన పతాకాలతో కూడలులను అలంకరించారు.

"స్నేహపూర్వకమైన భారతదేశ ప్రధాన మంత్రికి శుభాకాంక్షలు" ప్రపంచ శాంతి చిరస్థాయిగా వర్ధిల్లాలి అని హిందీ రష్యన్ భాషలలో ఆ పతాకాలపై వ్రాసి ఉన్నది

ఇక్కడికి వచ్చిన వెంటనే శ్రీమతి ఇందిరాగాంధీ లాంఛన ప్రాయంగా సోవియట్ ప్రధానిని కలుసుకొన్నారు.

అమెరికాలో పర్యటించి స్వదేశానికి తిరిగివెడుతూ, గత వీకెండ్‌లో శ్రీమతి ఇందిరాగాంధీ మాస్కోమీదుగా ప్రయాణించినప్పటికి ప్రధానమంత్రి పదవిని చేపట్టినపిమ్మట అధికార పక్షాలతో అమె సోవియట్ యూనియన్ సందర్శించటానికి ఇదే ప్రథమం.

సోవియట్ అగ్రనాయకులకు మరిచిపోలేని ప్రధాని ఇందిరాగాంధీ అధికారపూర్వకంగా వారితో చర్చలు జరుపటానికికూడా ఇదే ప్రథమ పర్యాయం.

తూర్పు పాకిస్తాన్‌కు అదనపు సైనిక బలాల తరలింపు

కలకత్తా, జూలై 12 (పిటిఐ)

తూర్పు పాకిస్తాన్‌లో ఇతోధిక స్వయం పాలనాధికారాలకై జరుగుతున్న ఉద్యమాల దృష్ట్యా అక్కడ ఉన్న సైన్యాలను పటిష్టం చేసారు.

లోగడ ఇక్కడ ఉన్న సైన్యాలకు తోడు తూర్పు పాకిస్తాన్ సైనికదళాలను కూడా సహాయం నిమిత్తం పంపారు.

ఇంతవరకు పశ్చిమ పాకిస్తాన్‌లో ఉన్న ఒక పటాలం తూర్పు పాకిస్తాన్ సైనికదళం సైనికులను ఇందుకుగాను ప్రత్యేకంగా తూర్పు పాకిస్తాన్‌కు పంపించారు.

సోవియట్ నాయకులతో చర్చలపట్ల మనూభాయ్ షా సంతృప్తి

మాస్కో, జూలై 13 (పి.టి.ఐ)

సోవియట్ విదేశీ వాణిజ్యమంత్రి పాటోలిచేవ్‌తోను ఇతర సోవియట్ అధికారులతోను, రూపాయిమారకం విలువ తగ్గింపువల్ల ఉత్పన్నమైన సమస్యలపై జరిపిన చర్చలపట్ల కాబోయే వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షా సంతృప్తిని ప్రకటించారు.

వాణిజ్య విషయంలో ఉత్పన్నమైన సమస్యలు ఇప్పుడు పాక్షికంగా పరిష్కారం కాగలవని మాకన కాకాపరణం ఉభయ దేశాలమధ్యా వాణిజ్య విస్తరణకు దోహదం కాగలదని శ్రీ షా అభిప్రాయం ప్రకటించారు. భారత దేశంలో తయారైన వస్తువులను పెద్దమొత్తంలో సోవియట్ మార్కెట్లకు ఎగుమతిచేసే విషయానికి చర్చలలో ఉభయ వర్గాలు అధిక ప్రాధాన్యం ఇచ్చాయని శ్రీ షా పి.టి.ఐ విలేకరికిక ఇంటర్వ్యూలో చెప్పారు.

భారత దేశంలో సోవియట్ పారిశ్రామిక వస్తువులను అమ్మకపు ప్రచారంలోకి తీసుకువచ్చేటానికై పశ్చిమాశాఖలలో ఇండియాలో రష్యా పారిశ్రామిక ప్రదర్శనం ఏర్పాటు చేయాలని శ్రీ షా సోవియట్ మంత్రికి సూచించారు.

రష్యా సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుభవాన్ని భారత దేశంలోని ప్రైవేటు, పబ్లిక్ సంస్థలు బాగా వినియోగించుకోవాలని శ్రీ షా విజ్ఞప్తి చేసారు.

వస్త్రాలు రసాయనిక ద్రవ్యాలు, మందులు, పళ్ళరసాలు, ఇతర వినియోగ వస్తువులను ఇండియా రష్యాకు ఎక్కువ మొత్తంలో విక్రయించగలదని శ్రీ షా అభిప్రాయం ప్రకటించారు.

పత్రికా ప్రకటన

శ్రీ షా పర్యటనను పురస్కరించుకొని జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో ఇరుదేశాలమధ్యా వాణిజ్యాన్ని ఎక్కువ చేసుకోవాలని. ఈ సంవత్సరారంభంలో సంతకాలుచేసిన కొత్త వాణిజ్య ఒప్పందం ప్రకారం రాగల అయిదు సంవత్సరాలలో ఇరుదేశాలమధ్య వాణిజ్య రెట్టింపు చేసుకోవడానికి కృషి చేయాలని ఎట్టి పరిస్థితిలోను ప్రస్తుత స్థాయిని తగ్గనివ్వరాదని ఉభయ వర్గాలు అంగీకరించాయి.

సవరణ

1-7-66న ఆంధ్రభూమిలో 5వ పేజీలో 2వ కాలంలో ప్రకటించిన నోటీసులో, 6వ అసోసియేషను కార్యదర్శి చీఫ్ ప్రమోటర్‌గా సీలాంపు శుంగరావు అని చదువుకొన ప్రార్థన.

(R-3799)

సప్లిమెంటరీ, ఏన్యువల్ పరీక్షలకై
వెంటనే చేరండి
ది విక్టోరియన్స్
ట్యుటోరియల్ కాలేజి
కనిష్టత్తును తిర్చిదిద్దుకోవానికి అదర్శవంతమైనది.
పి. యు. సి. ఎమ్.ఎ.హెచ్.ఎస్. బి.ఎస్.సి, ఎ.ఎమ్.ఐ.ఇ (లెక్కలు) ఆంధ్రామెట్రిక్
కొద్దిమంది పి.యు.సి. విద్యార్థులకు హాస్టల్ సదుపాయం వున్నది.
3-4-219, విజయావిలాస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పక్క
కాచీగూడా, స్టేషన్ రోడ్డు హైదరాబాద్

కావలెను
అకౌంట్స్ అసిస్టెంట్లు, సేల్స్ అసిస్టెంట్లు
మా బ్రాంచికి కావాలి. అనుభవం వుండి విద్యార్హతలున్నవారు తమ దరఖాస్తులను దిగువ సంతకం చేసిన వారికి పంపవచ్చును.
విద్యార్హతలు: అకౌంట్స్ అసిస్టెంట్లకు-బి.కామ్; సేల్స్ అసిస్టెంట్స్‌కు మెకానికల్ ఇంజనీరింగులో డిప్లొమా.
-మేనేజర్
బాట్లిబాయ్ అండ్ కో
ప్రయివేట్ లిమిటెడ్
రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్

ఎవరెస్ట్ ట్యుటోరియల్ కాలేజి
హెడ్ ఆఫీసు : పత్తర్ గట్టి, జూబిలీ పోస్టాఫీసు ఎదుట
మండీ మీరాలం, ఫోన్ 46458
బ్రాంచి : ఆబిడ్, శ్రీ విశాల్-విక్కాజీస్ కాంపౌండ్, జమరుద్ మహల్ ప్రక్కన, ఫోన్: 38086
1. ఆంధ్రా మెట్రిక్
2. హెచ్. ఎస్. సి. (బాయ్స్, గరల్స్)
తరగతులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఉన్నాయి. ఎంతోమంది నచ్చి చేరడమే మా కాలేజి పనితీర్పుకు దృష్టాంతం.
బోధన భాషలు : ఇంగ్లీషు—తెలుగు

నేడే మ॥ 3-00 గంటలకు ఆరంభం
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సువర్ణ పతక విజేత
భారత ప్రభుత్వ రజత పతక విజేత
అన్నపూర్ణా వారి
* డాక్టర్ చక్రవర్తి *

నాగేశ్వరరావు, జగ్గయ్య, సావిత్రి, గుమ్మడి
నిర్మాత: దర్శకత్వం: సంగీతం:
డి. మధుసూదనరావు బి. ఎ. ఆదుర్తి సుబ్బారావు ఎస్. రాజేశ్వరరావు
అలంకార్-సికిందరాబాద్
రోజు 3 ఆటలు: 8-00, 6-30, 9-30
—నవయుగ—

ఆకాశవాణి శుక్రవారం 15-7-1966

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మౌఖిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి (విజయవాడ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 విరామ సంగీతం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 నివృత్తిబుత పాత్రాయణ; భజనావళి 9-00 వార్తా వరణ సూచన, ప్రసార సమాప్తి.

11-45 మధ్యమిక పాఠశాలలకు విజయవాడనుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే) 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపట్ పే 1-50 తెలుగులో వార్తలు 2-00 వార్తా వరణ సూచన. 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ప్రాదేశిక సంగీత; 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం: కోకిల కాంత 5-50 పద్యపఠనం: మరతి నరసింహం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాదు, కడపలకు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రముఖాంశం 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (విజయవాడనుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 7-30 రూపకం (మద్రాస్ నుండి రిలే) 7-45 షేక్ హుసేన్. జాతికోట 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సాహిత్య సందిని (విజయవాడనుండి రిలే) 10-00 నివృత్తి బుత పాత్రాయణ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన ఆవగణమవ, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

కడప

889.8 మీ (900 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 10-35 వరకు (శనివారములు మాత్రము)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

ఉ 6-00 హైదరాబాదు ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 హైదరాబాదు ఎ వరకు 8-30 పద్మా గోపాల కృష్ణ వన్ 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

11-45 హైదరాబాద్ ఎ వరకు 12-50 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వరకు 2-10 వాద్యసంగీతం 2-20 హైదరాబాద్ ఎ వరకు 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా 5-30 హైదరాబాద్ ఎ వరకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరకు 9-30 హైదరాబాదు ఎ వరకు 10-00 వాసా పద్మనాభం 10-30 హైదరాబాద్ ఎ వరకు 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు 6-10 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మౌఖిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 ఆర్. కృష్ణమూర్తి: వీణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వరకు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-05 రాష్ట్రగానం 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి స్త్రీలకార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీత పద్యపఠనం (హైదరాబాద్ నుండి రిలే) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రముఖాంశం 6-30 సంగీతీయము 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం 7-30 రూపకం (తెలుగు) (మద్రాస్ నుండి రిలే) 7-40 సంగీతకచేరీ (హైదరాబాద్ నుండి రిలే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-30 సాహిత్యసందిని 10-00 ఆర్. కృష్ణమూర్తి: వీణ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 ప్రసారసమాప్తి. అవగణమవ,

బ్లాకుల మధ్య కూడా ఆహారధాన్యాల రవాణాకు పర్మిట్లు

హైదరాబాద్, జూలై 12

ప్రభుత్వం నియమించిన అధికారిమండి పర్మిట్ పొందకుండా ఒక బ్లాకు నుండి మరొక బ్లాకుకుగాని, ఒక మండలం నుండి మరొక మండలానికిగాని బియ్యం పప్పు, ఆహారధాన్యాలు రవాణా చేయడాన్ని నిషేధించారు.

రాష్ట్రంలో ఒక బ్లాకునుండి మరొక బ్లాకుకు ఆహార ధాన్యాలను రవాణా చేయడానికి తహసీల్దార్లు, జిల్లా పరిపాలనా అధికారులు పర్మిట్లు మంజూరుచేస్తారు. అయితే, వ్యక్తిగత వినియోగం కోసం మొత్తంమీద పది కిలోగ్రాముల ధాన్యం కంటే ఎక్కువరవాణా చేయడానికి తహసీల్దార్లు అనుమతి నివ్వరు. వ్యక్తిగత వినియోగంకోసం రాష్ట్రేతర ప్రాంతాలకు ఆహారధాన్యాలను రవాణాచేయడానికి జిల్లా పరిపాలనా అధికారులు పర్మిట్లు ఇస్తారు.

చట్ట రీత్యా రేషనింగ్ అమలులో వున్న ప్రాంతాలకు బియ్యం, గోధుమలు రవాణాచేయడానికి అక్కడి రేషనింగ్ అధికారులనుండి నిరాక్షేపణ పత్రం పొందవలసి ఉంటుంది.

నిత్యావసర వస్తువుల చట్టం సవరణకు ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, జూలై 12

అత్యవసర పదార్థాల చట్టాన్ని (1955) సవరించటానికై రాష్ట్రపతి నేడు ఆర్డినెన్సు జారీ చేశారు.

రక్షణ నిబంధనలను పురస్కరించుకొని ప్రభుత్వానికి పంపిణీచేసిన అధికారాలలో కొన్నింటిని కొనసాగించడమే ఈఆర్డినెన్స్ ఉద్దేశ్యం రక్షణనిబంధనల ఉపయోగాన్ని పరిమితి చేయటం దృష్ట్యా ఈ చర్య అవసరమైనది

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు విక్రయించే ఆహారధాన్యాలు, వంట నూనెలు నూనెగింజల నేకరణ ధరలను నిర్ణయించే అధికారాన్ని ఈఆర్డినెన్స్ ప్రభుత్వానికి పంపిణీచేస్తుంది.

గరిష్ట కంట్రోలు ధరను నిర్ణయించకుండానే నేకరణ ధరను ప్రభుత్వం నిర్ణయించవచ్చు.

ఉల్లంఘనల సందర్భంలో ప్రభుత్వం తర్వగా కొనటానికి రక్షణ నిబంధనల ద్వారా చేకూరిన అధికారాలను ఈ ఆర్డినెన్స్ కొనసాగిస్తుంది.